# పిల్లల పాటలు

అనంతపురం జిల్లాలోని ఇంకో గేలి పాట

నాగీ నాగీ నల్లేరు
నాగిని పట్టుకు తన్నేరు
ఈదులు ఈదులు తిప్పేరు
ఈత గందం పూసేరు
గాది కింద ఏసేరు
గంజి మెతుకులు బెట్టేరు
మూల ఇంట్లో మూసేరు
ముంత పొగలు ఏసేరు
పరమటింట్లో ఏసేరు
పక్కితిరుగ తొన్నేరు
గూబలు పట్టుక ఎత్తేరు
గుత్తికొండ చూపేరు